www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 10, మే 2025

పేజీలు: 04



# తొర్రూరు పట్టణాభివృద్ధికే నా ప్రాధాన్యత

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా లక్ష్యం

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 09:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పట్టణ అభివృద్ధికి నా కల్పిస్తూ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న, తొర్రూర్ మున్సిపాలిటీకి 9.46కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించి. రెండు నెలల వ్యవధిలో తొర్రూరు పట్టణానికి రూ. 10కోట్లకు సమానం గల నిధులను సాధించి చూపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఎన్నికల తరువాత తక్కువ వ్యవధిలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 2025 మార్చి 20న ఎమ్మెల్యే పట్టణంలోని పలు వార్డుల్లో గల్లీగల్లీ పర్యటించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలపై సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించారు. వెంటనే సమస్యలు

మిగతా 2లో..





# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

- పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తాం
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్

కొడకండ్ల, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 9:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తాం అని ధారావత్ రాజేష్ నాయక్ అన్నారు. శుక్రవారం నీలిబండ తండా, ముంద్రాయి గ్రామాలలో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ కొడకండ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ యూత్ నాయకులు మన

మిగతా 2లో..

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 9:

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న

మిగతా 2లో..



# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి..)

జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00కోట్లను ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 9:

పాకిస్థాన్‌తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు



పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫేల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫేల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి
# బెదిరింపు కాల్స్

- తనిఖీలు చేసి.. భద్రత కట్టుదిట్టం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 9:

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు- డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పుర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 9:

భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు- రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య
# అందాల పోటీలు

- భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 9:

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు- పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.



## తొర్రూరు పట్టణ అభివృద్ధికే
# నా ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి..)

పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క నీ హైదరాబాద్‌లో కలుసుకుని, తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం విజ్ఞప్తి చెయ్యగా. సీఎం, వెంటనే స్పందించి రూ.9కోట్లు 46లక్షల నిధులు వెంటనే మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నా నియోజకవర్గ ప్రజలకు ఏ పనినైనా ఇలాగే సాధిస్తా, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా, పట్టణ అభివృద్ధి నా ప్రాధాన్యత, ప్రజల నమ్మకాన్ని ఎల్లవేళలా నిలబెట్టుకోవడమే నా లక్ష్యం, తక్కువ కాలంలోనే ఈ నిధులు రావడం సంతోషకరం, పనులన్నీ త్వరితగతిన ప్రారంభమవుతాయి, అని ఉన్నారు.



## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో
# కాంగ్రెస్ విజయం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలనుప్రజలకు, అర్థమయ్యే విధంగా వివరిస్తూ, పార్టీ బలోపేతం కోసంఅహర్నిశలు కృషి చేయాలని, సూచించారు, పార్టీ చేస్తున్న అబద్ధపుప్రచారాలను తిప్పికొట్టాలని, రానున్న స్థానిక ఎలక్షన్లో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను గెలిపించుకోవాలీ ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. ఈకార్యక్రమంలో మొండ్రాయి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ మల్లేష్, నీలి బండ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కాలురాం, మొండ్రాయి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, నీలి బండ తండా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్, భుక్య రవి, చుంచు యాదగిరి, రామ్ కుమార్, గునికంటి వెంకన్న, రమేష్, రాజా, పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమరులైన పోలీస్ అన్నలకు నివాళి

## మంత్రి సీతక్క

నేటి ఫోకస్ న్యూస్ మే 09



ములుగు జిల్లాలోని కర్రెగుట్ట అటవీప్రాంతంలో మావోయిస్టుల ఉన్నారన్న సమాచారంతో గత కొన్ని రోజులుగా భద్రతా బలగాలు, పోలీసులు ఆపరేషన్ కగార్ చేపట్టారు.ఇందులో భాగంగా పలువురు మావోయిస్టులను ఎన్‌కౌంటర్ కూడా చేశారు.
అయితే తాజాగా అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో బుధవారం మరోసారి ములుగు పోలీసులు, గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. అయితే దీన్ని గమనించిన మావోయిస్టులు పోలీసులు, భద్రతా బలగాల లక్ష్యంగా ఆ ప్రాంతాల్లో మందు పాత్రలు పేల్చారు. ఇక ఈ క్రమంలోనే బలగాలపై కాల్పులు జరిపారు. మావోయిస్టుల కాల్పుల్లో గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లు వడ్ల శ్రీధర్, సందీప్, ఎన్.పవన్‌కల్యాణ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది.
మరో ఆర్ఎస్ఐ అధికారి రణధీర్‌కు తీవ్రంగా గాయపడ్డారు.మావోయిస్టు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుళ్ల మృతదేహాలను హెలికాప్టర్‌లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు అధికారులు. పోస్టుమార్టం తర్వాత వారి మృతదేహాలను పోలీసు హెడ్‌క్వార్టర్‌కు తీసుకెళ్లారు. అక్కడ అమరులైన కానిస్టేబుళ్లకు మంత్రి సీతక్క, డీజీపీ జితేందర్ నివాళు లర్పించారు. వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరితో పాటు వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్, ములుగు ఎస్పీ శబరీష్, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఆ తర్వాత కానిస్టేబుళ్ల మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించారు.

# తొర్రూర్ మినీ ట్యాంక్ బండ్ పనులు వేగవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 09



శుక్రవారం పట్టణంలోని చెరువు దగ్గర మినీ ట్యాంక్ బండ్ పనులను మున్సిపల్ కమిషనర్ ప్రతీ కుమార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ట్యాంక్ బండ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో రూపాయలు ఐదు కోట్ల తో ట్యాంక్ బండ్ పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులలో నాణ్యత పాటించాలని, పనులను సుందరీ కరణంగా తీర్చిదిద్దాలన్నారు. తొర్రూరు పట్టణాభివృద్ధిలో ట్యాంక్ బండ్ చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ హెల్త్ అసిస్టెంట్ రాజు కాంట్రాక్టర్ చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే సమాజాన్ని మరింత భద్రత

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ మే 09

భారతదేశ వ్యాప్తంగాగా నెలకొన్న యుద్ధ వాతావరణ సరిహద్దు జిల్లాలో మావోయిస్టుల అలజడులా నేపథ్యంలో నిఘా మరింతగా బలపరిచేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుంది. శుక్రవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. రాత్రి వేళల్లో సడెన్ చెకింగ్స్ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి విచారణ చేయడం జరుగుతుంది. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ప్రత్యేక బలగాలతో నిఘా చర్యలను ముమ్మరం చేయడం జరిగింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, గ్రామ స్థాయిలో పోలీస్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది.
జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సూచనలు:
ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, సంచయాలు లేదా కార్యకలాపాలు కనిపించిన పక్షంలో వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు. మీ సహకారం వల్లే మేము సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలము అని తెలిపారు.

